# ఆంధ్రప్రదేశ్ ప్రజా రవాణా శాఖ

జిల్లా ప్రజా రవాణా అధికారి వారి కార్యాలయము,

సంఖ్య. ఇ2/797(5)/2025- డిపిటిఓ/వై.యస్.ఆర్.

వై.యస్.ఆర్., జిల్లా, కడప, తేది. 01.12.2025.

## టెండరు ప్రకటన

వైయస్సార్,కడప జిల్లా డిపో లలో ఈ క్రింద తెలిపిన బస్ స్టేషన్ ల యందు క్యాంటీన్ / స్టాల్స్ / షాపులు / ఓపెన్ స్పేస్ మరియు బస్సు స్టేషన్ , టాయిలెట్ మెయింటనేన్స్ ఇన్ 'c ' క్లాసు బస్సు స్టేషన్లలో దిగువ తెలిపిన వ్యాపారములను నిర్వహించుటకు ఆసక్తి కలిగిన వ్యాపారులు / సంస్థల నుండి సీల్డ్ టెండర్లు ఆహ్వానించబడుచున్నవి.

| బస్ స్టేషన్ | క్రమ సంఖ్య | స్టాల్ / షాపుల స్వభావము | వ్యాపార స్థలము | స్టాల్ / షాపు కోడ్ | స్టాల్ / షాపు / స్థలము కొలతలు | టెండరు ధరావత్తు రూపాయలలో |
|---|---|---|---|---|---|---|
| కడప | 1 | మొబైల్ సేల్స్ , సర్వీసస్ & రీఛార్జి ,వాటర్ కియోస్క్ | పక్కా | పి - 2 | 6'.7.1/2"x12'.9 చ.అ | 1,00,000.00 |
| | 2 | డ్రై ఫ్రూట్స్ & చాకొలేట్ | పక్కా | పి -3 | 6.9x10' | 100000.00 |
| | 3 | సోడా మరియు కూల్ డ్రింక్స్ | పక్కా | పి - 8 | 8"x10.9" | 200000.00 |
| | 4 | బేకరీ & ఐస్ క్రీమ్స్ | పక్కా | పి - 17-A పార్టిషన్ టెండరుదారుడు చేసుకోవాలి | 456 చ.అ | 80000.00 |
| | 5 | మెడికల్ & ఫాన్సీ షాప్ | పక్కా | పి - 17-B పార్టిషన్ టెండరుదారుడు చేసుకోవాలి | 320 చ. అ. | 50000.00 |
| | 6 | కూల్ డ్రింక్స్ | పక్కా | పి - 17-C పార్టిషన్ టెండరుదారుడు చేసుకోవాలి | 320 చ. అ. | 50000.00 |
| | 7 | డైరీ పార్లర్, చాకొలేట్,& బిస్కెట్స్ | ఓపన్ | ఓ-1 | 6 X 6' చ.అ. | 100000.00 |
| | 8 | పాప్ కార్న్ & హాట్ చిప్స్& సమోసా | ఓపన్ | ఓ-4 | 50 చ. అ. | 100000.00 |
| | 9 | టీ, సమ్మోస | ఓపన్ | ఓ-6 | 6 X 6' చ.అ. | 130000.00 |
| | 10 | స్వీట్స్ & బేకరీ | ఓపన్ | ఓ-19 | 200 చ. అ. | 200000.00 |
| | 11 | నర్సరీ | ఓపన్ | ఓ-23 | 4500 చ. అ. | 50000.00 |
| | 12 | టీ,కాఫీ & ఫ్రూట్స్ , ఫ్రూట్ జ్యూస్ | ఓపన్ | ఓ-23C | 13 X 8 X 30 చ.అ | 50000.00 |
| | 13 | వెజ్ & నాన్ వెజ్ కర్రీస్ (టిఫిన్స్ చేయరాదు) | ఓపన్ | ఓ.యస్. - 44 A | 13 X30 చ.అ | 100000.00 |
| | 14 | రెడీమేడ్ గార్మెంట్ షాప్ | ఓపెన్ | ఓ.యస్. - 51 &52 | 30 X30 చ.అ | 2,00,000.00 |
| | 15 | జిరాక్స్ ,ఫ్యాన్సి ,బుక్స్& నావల్టీస్ (కార్గో ప్రక్కన) | ఓపన్ | ఓ.యస్. - 86 | 20' x 30' చ.అ. | 30000.00 |
| కమలాపురం | 16 | టీ,కూల్ డ్రింక్స్ (బస్ స్టాండ్ మరియు టాయిలెట్ నిర్వహణ చూచుకోవాలి) | పక్కా | పి-1 | 8'x9' చ.అ | 5000.00 |

Dy. CTM (O&C)/KDP
CHAIRMAN

AO/KDP
MEMBER

DY.EE(CIVIL)
MEMBER

DM/KDP
MEMBER

| బస్ స్టేషన్ | క్రమ సంఖ్య | స్టాల్ / షాపుల స్వభావము | వ్యాపార స్థలము | స్టాల్ / షాపు కోడ్ | స్టాల్ / షాపు / స్థలము కొలతలు | టెండరు ధరావత్తు రూపాయలలో |
|---|---|---|---|---|---|---|
| పులివెందుల | 17 | ~~కూల్ డ్రింక్స్ షాప్~~ Tea & Coffee | పక్కా | పి - 5 | 25'X15' చ.అ. | 50000.00 |
| | 18 | పాప్ కార్న్ & సమ్మోస | పక్కా | పి-6 (SC/ST/PEBC | 25'X15' చ.అ. | 50000.00 |
| | 19 | స్వీట్స్ & బేకరి | పక్కా | పి - 7 | 25'X15' చ.అ. | 50000.00 |
| | 20 | హాట్ చిప్స్ &ఫ్యాన్సీ స్టోర్స్ | పక్కా | పి - 8 | 25'X15' చ.అ. | 50000.00 |
| | 21 | క్యాంటిన్ (హోటల్) | పక్కా | కాంటిన్ P-9 | 49.3'X29.4'చ.అ | 100000.00 |
| | 22 | ఆఫీస్ కొరకు | పక్కా | పి - 10 | 1850 చ.అ | 50000.00 |
| | 23 | పాప్ కార్న్ & సమ్మోస | పక్కా | పి - 13 | 25'X15' చ.అ. | 50000.00 |
| | 24 | మినీ ఫంక్షన్ హాల్ | పక్కా | హెచ్ - 1 | 62'.6 X 25 చ.అ | 100000.00 |
| | 25 | మినీ ఫంక్షన్ హాల్ | పక్కా | హెచ్ - 2 | 62'.6 X 25 చ.అ | 100000.00 |
| | 26 | ఏదని ఆఫీసు కొరకు | పక్కా | హెచ్ - 3 | 64'.5 X 25 చ.అ | 100000.00 |
| | 27 | ఏదని ఆఫీసు కొరకు | పక్కా | హెచ్ - 4 | 64'.5 X 25 చ.అ | 100000.00 |
| | 28 | డార్మెటరీ (up stairs) | పక్కా | హెచ్ - 5 | 29'.25"x70'.75 | 100000.00 |
| వేంపల్లి | 29 | టీ & కాఫీ | పక్కా | పి - 1 | 9' x12.9" చ.అ. | 50000.00 |
| | 30 | బుక్స్&ఫ్యాన్సి,గిఫ్ట్ షాప్ | పక్కా | పి - 2 | 9' x12.9" చ.అ. | 50000.00 |
| | 31 | డైరీ పార్లర్ & ఐస్ క్రీం | పక్కా | పి - 5 | 9' x12.9" చ.అ | 50000.00 |
| | 32 | సెల్ ఫోన్ సేల్స్ & రిపేర్ | పక్కా | పి-7 (SC/ST/PEBC | 9' x12.9" చ.అ | 50000.00 |
| | 33 | క్యాంటీన్ (హోటల్) | పక్కా | పి - 8 | 19' x30" చ.అ. | 50000.00 |
| బద్వేలు | 34 | ఏదైనా బ్యాంకు ATM | పక్కా | పి - 1 | 12'x6'.1" చ.అ. | 150000.00 |
| | 35 | టీ & కాఫీ | పక్కా | పి - 2 | 12'x6'.1" చ.అ. | 50000.00 |
| | 36 | గోడౌన్ | ఓపన్ | బి -1 | 20' x 25" చ.అ. | 20000.00 |
| | 37 | గోడౌన్ | ఓపన్ | యఫ్-2 | 240 చ.అ. | 20000.00 |
| | 38 | గోడౌన్ | ఓపన్ | ఎఫ్ - 4 | 12'x20' చ.అ. | 16000.00 |
| | 39 | గోడౌన్ | ఓపన్ | ఎఫ్ - 8 | 12'x20' చ.అ. | 16000.00 |
| | 40 | వాటర్ కియోస్క్ | ఓపన్ | ఓ-2 | 6'x6' చ.అ. | 50000.00 |
| | 41 | హాట్ చిప్స్& సమోసా | ఓపన్ | ఓ-3 | 6'x6' చ.అ. | 50000.00 |
| | 42 | బుక్స్&ఫ్యాన్సీ | ఓపన్ | ఓ-4 | 36 చ.అ. | 24000.00 |
| | 43 | మొబైల్ సేల్స్ , సర్వీసస్ & రీఛార్జి | ఓపన్ | ఓ-5 | 36 చ.అ. | 30000.00 |
| | 44 | కూల్ డ్రింక్స్ షాప్ | ఓపన్ | ఓ.- 10 | 36 చ.అ. | 50000.00 |
| | 45 | మొబైల్ సేల్స్ , సర్వీసస్ & రీఛార్జి | ఓపన్ | ఓ - 11 | 6'x6' చ.అ. | 30000.00 |
| | 46 | ఫ్రూట్స్ & ఫ్లవర్స్ | ఓపన్ | ఓ -12 | 6'x6' చ.అ. | 20000.00 |
| | 47 | 2 వీలర్ పార్కింగ్ (టెండరు దారుడు తన సొంత ఖర్చుతో చదును చేసుకొని షెడ్ వేసుకోవాలి) | ఓపన్ | ఓ -13 | 5000 చ.అ. | 50000.00 |
| | 48 | ఫ్రూట్స్ & ఫ్లవర్స్ | ఓపన్ | ఓ - 15 | 80 చ.అ. | 1,00,000.00 |
| | 49 | కూల్ డ్రింక్స్ షాప్ | ఓపన్ | ఓ - 16 | 80 చ.అ. | 1,00,000.00 |

| DY. CTM (O&C)/KDP | AO/KDP | DY.EE(CIVIL) | DM/KDP |
|---|---|---|---|
| CHAIRMAN | MEMBER | MEMBER | MEMBER |

| బస్ స్టేషన్ | క్రమ సంఖ్య | స్టాల్ / షాపుల స్వభావము | వ్యాపార స్థలము | స్టాల్ / షాపు కోడ్ | స్టాల్ / షాపు / స్థలము కొలతలు | టెండరు ధరావత్తు రూపాయలలో |
|---|---|---|---|---|---|---|
| | 50 | ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ షాప్ | ఓపన్ | టి1 - బి4 | 8 '6" X 20' | 50000.00 |
| | 51 | గోడౌన్ | ఓపన్ | టి2 - ఇ | 10"x 21' చ.అ. | 50000.00 |
| | 52 | టైలర్ షాప్ | ఓపన్ | పి - 09 | 150 చ.అ. | 50000.00 |
| | 53 | [redacted] | [redacted] | [redacted] | [redacted] | [redacted] |
| | 54 | టీ -షాప్ | ఓపన్ | పి - 15 | 60 చ.అ. | 50000.00 |
| పోరుమామిళ్ల | 55 | మొబైల్ సేల్స్ , సర్వీసస్ & రీచార్జి | పక్కా | పి - 7 | 8.6"x 10.6' చ.అ. | 50000.00 |
| | 56 | మెడికల్ షాప్ | ఓపన్ | బి-1 | 15'x20' చ.అ. | 50000.00 |
| | 57 | హోటల్ వెజ్ & నాన్ వెజ్ | ఓపన్ | బి-3&4 | 30'x20' చ.అ. | 50000.00 |
| | 58 | ఫ్రూట్ జ్యూస్ | ఓపన్ | ఓయస్ - 3 | 8'x6'చ.అ | 50000.00 |
| | 59 | పూలు , పండ్లు మరియు కూరగాయలు | ఓపన్ | ఓయస్ - 4 | 8'x6'చ.అ | 50000.00 |
| | 60 | ఫాస్ట్ ఫుడ్ | ఓపన్ | ఓయస్ -5&6 | 16'x12' చ.అ. | 50000.00 |
| | 61 | కూల్ డ్రింక్స్ షాప్ | ఓపన్ | ఓయస్ - 11 | 7.9' x 8.2'చ.అ | 30000.00 |
| | 62 | ఫాన్సీ & బుక్ షాప్ | ఓపన్ | ఓయస్ - 13 | 6'x6'చ.అ | 30000.00 |
| | 63 | ADS on Cladded Piller boards పిల్లర్ల మీద ప్రకటనలు | Pillers | 5 ( 20 sides) | | 10000.00 |
| జమ్ములమడుగు | 64 | జనరల్ స్టోర్స్ & బెల్దారి పనిముట్లు | పక్కా | పి - 4 | 100 చ.అ. | 10000.00 |
| | 65 | డైరీ పార్లర్ | పక్కా | పి-5 SC/ST/PEBC వారికి రిజర్వ్ చేయబడినది | 100 చ.అ. | 10000.00 |
| | 66 | టీ మరియు స్నాక్స్,ఫాన్సీ & కూల్ డ్రింక్స్ | పక్కా | పి - 8 | 90 చ.అ. | 10000.00 |
| | 67 | గోడౌన్ | పక్కా | పి - 11 | 920 చ.అ. | 10000.00 |
| | 68 | ఫాస్ట్ ఫుడ్ & పాని పూరి | ఓపన్ | ఓ.యస్. - 3 | 15 X35 చ.అ | 20000.00 |
| | 69 | టీ కాఫీ & ఫాస్ట్ ఫుడ్ | ఓపన్ | ఓ.యస్. - 4 | 15 X35 చ.అ | 20000.00 |
| | 70 | జనరల్ స్టోర్ & ఐస్ క్రీమ్ పార్లర్ | ఓపన్ | ఓ.యస్. - 5 | 10 X20 చ.అ | 20000.00 |
| | 71 | 2 వీలర్ పార్కింగ్ | ఓపన్ | ఓ.యస్. - 7 | 60 x 40 చ.అ | 50000.00 |
| | 72 | ఏపీజీవీ బ్యాంక్ ఏటిఎం | ఓపన్ | ఓ.యస్. - 8 | 8 x 8 చ.అ | 10000.00 |
| | 73 | గోడౌన్ | ఓపన్ | ఓ.యస్. - 12 | 60X30 చ. అ. | 10000.00 |
| | 74 | గోడౌన్ | ఓపన్ | ఓ.యస్. - 13 | 60 x 30 చ.అ | 10000.00 |
| ముద్దనూరు | 75 | రిజర్వేషన్ కౌంటర్ +కార్గో | పక్కా | పి -3 | 8.5 x 9.5 చ.అ | 5000.00 |
| మైదుకూరు | 76 | క్లోక్ రూమ్ | పక్కా | పి - 4 SC / ST / PEBC వారికి రిజర్వ్ చేయబడినది | 16'9" X 10'9" | 20000.00 |
| | 77 | హోటల్ వెజ్ & నాన్ వెజ్ | పక్కా | పి - 8 | 8 x 8 చ.అ | 30000.00 |

DY. CTM (O&C)/KDP
CHAIRMAN

AO/KDP
MEMBER

DY.EE(CIVIL)
MEMBER

DM/KDP
MEMBER

| బస్ స్టేషన్ | క్రమ సంఖ్య | స్టాల్ / షాపుల స్వభావము | వ్యాపార స్థలము | స్టాల్ / షాపు కోడ్ | స్టాల్ / షాపు / స్థలము కొలతలు | టెండరు ధరావత్తు రూపాయలలో |
|---|---|---|---|---|---|---|
| | 78 | గోడౌన్ | పక్కా | పి - 11 SC / ST / PEBC వారికి రిజర్వ్ చేయబడినది | 112.5 చ.అ. | 30000.00 |
| | 79 | స్నాక్స్ & చాట్ భండార్ | పక్కా | పి - 14 &15 | 7'6" X 11'4", 9'x11'4" | 30000.00 |
| | 80 | టీ,కాఫీ & స్నాక్స్ | ఓపన్ | ఇ --9 | 30" x14" | 30000.00 |
| | 81 | బార్బర్ షాపు | ఓపన్ | యఫ్-3 | 225 చ. అ. | 30000.00 |
| | 82 | బాదం పాలు ,లస్సి,మజ్జిగ | ఓపన్ | ఓ - 6 | 36 చ.అ. | 30000.00 |
| | 83 | ఫ్యాన్సీ స్టోర్స్ | ఓపన్ | ఓ - 7 | 36 చ. అ. | 25000.00 |
| | 84 | నెట్ సెంటర్ & జిరాక్స్ | ఓపన్ | ఓ-8 | 48 చ.అ | 50000.00 |
| | 85 | మొబైల్ సేల్స్ , సర్వీసస్ & రీఛార్జి | ఓపన్ | ఓ - 17 | 17 x17 చ.అ | 50000.00 |
| | 86 | ఫాస్ట్ ఫుడ్ సెంటర్ | ఓపన్ | ఓ - 18 | 105 x 30 చ.అ | 50000.00 |
| | 87 | 2 వీలర్ పార్కింగ్ (టెండరు దారుడు తన సొంత ఖర్చుతో చదును చేసుకొని షెడ్ వేసుకోవాలి) | ఓపన్ | ఓపి -1 | 7340 చ. అ. | 50000.00 |
| రాజుపాలెం | 88 | బార్బర్ షాపు | ఓపన్ | ఓ-1 | 15" x15" | 5000.00 |
| | 89 | జిరాక్స్ షాప్ | పక్కా | P-2 | 7.6"X9" | 5000.00 |
| ఎర్రగుంట్ల | 90 | OPRS + పార్సల్ సర్వీస్ | పక్కా | P-2 | 63 చ. అ. | 5000.00 |
| వై.ఎస్.ఆర్. జిల్లా , కడప | 91 | Personnel weighing mechines (6) | ఓపన్ | కమలాపురం-1, పులివెందుల-2,, జమ్మలమడుగు-1, యర్రగుంట్ల-1, వేంపల్లి-1. | (6) 3' x 3' చ. అ.(each) | 30000.00 |

DY. CTM (O&C)/KDP
CHAIRMAN

AO/KDP
MEMBER

DY.EE(CIVIL)
MEMBER

DM/KDP
MEMBER

# నియమ నిబంధనలు:

1) స్టాల్స్ మరియు ఖాళీ స్థలములకు సంబంధించిన టెండరు ఫారములు అన్నీ డిపో మేనేజర్ల వారి కార్యాలయములలో **03.12.2025 నుండి 17.12.2025** వ తేదీ 17.00 గం.ల వరకు అమ్మబడును. పూర్తిచేసిన టెండరు ఫారములను 18.12.2025 వ తేదీన 14.00 గం.ల లోపున డిస్ట్రిక్ట్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ వారి కార్యాలయము, వై .యస్ .ఆర్ జిల్లా , కడప నందు ఏర్పాటు చేసిన టెండర్లు బాక్సు నందు మాత్రమే వేయవలెను. అసంబంధమైన టెండరు బాక్సులో వేసిన యెడల అటువంటి టెండరు ఫారమును తిరస్కరించబడును మరియు వారి యొక్క ధరావత్తు సొమ్ము (ఇ.యం.డీ) ను సంస్థ ఖాతాకు జమ చేయబడును. టెండరు ఫారములు **18.12.2025 వ తేదీన 15.00 గం.ల నుండి** టెండర్లుదారుల సమక్షములో తెరువబడును.

2) ఒక్కొక్క వ్యాపారమునకు విడివిడిగా టెండరు ఫారమును సమర్పించవలెను. అర్హతలు, నిబంధనలు టెండరు ఫారముతో జతపరచబడినవి. షాపుల యొక్క కాలపరిమితి 05 సం.లు, సైకిలు/స్కూటర్ స్టాండు యొక్క కాలపరిమితి 04 సం.లు కలదు. మిగిలిన ఇతర వివరములు టెండరు ఫారములు నందు లభించును.

ఎ) **Advertisement CLADDED Piller Boards** యొక్క కాలపరిమితి **03** సం.లు, మిగిలిన ఇతర వివరములు టెండరు ఫారము నందు లభించును.అన్ని డిపోలకు కలసి ఒకటే టెండరు ఫారము దాఖలు చేయవలెను. టెండరు ఫారము ధర రూ.1,770.00 (రూ.1,500.00 + రూ.270.00(జి.యస్.టి.) చెల్లించి పొందవచ్చును.

3) ఖాళీ స్థలము మరియు స్టాల్స్ కొరకు టెండరు ఫారములను జిల్లాలోని అన్ని డిపో మేనేజరు వారి కార్యాలయముల నుండి ఈ క్రింద తెలిపిన పైకమును చెల్లించి పొందవచ్చును.

ఎ) కడప (మేజరు బస్ స్టేషన్) కు సంబంధించి రూ.1,770.00 (రూ.1,500.00 + రూ.270.00 జి.యస్.టి.)

బి) పులివెందుల , బద్వేలు మరియు మైదుకూరు ('బి' క్లాస్ బస్ స్టేషన్ల)కు సంబంధించి రూ.885.00 (రూ.750.00 + రూ.135.00 జి.యస్.టి.) మరియు

సి) జమ్మలమడుగు, ప్రొద్దుటూరు మరియు ఇతర బస్ స్టేషన్లకు సంబంధించి రూ.295.00 ( రూ.250.00 + రూ.45.00 జి.యస్.టి.)

4) టెండరుదారుడు టెండరు దాఖలు చేయు సమయమును టెండరు యొక్క కవరు మీద తాను టెండరు వేయదలచిన షాపు నెంబరు, బస్ స్టేషన్ మరియు వ్యాపారము (టెండరు నోటిఫికేషన్ నందు పేర్కొనబడినవి మాత్రమే) గురించి స్పష్టముగా వ్రాయవలెను.

5) ధరావత్తు సొమ్ము (ఇ.యం.డీ) ను అకౌంట్స్ ఆఫీసరు, ఏ.పి.పి.టి.డి., కడప వారి పేరున డి:డి. తీసి, టెండరు ఫారమునకు జతపరచవలెను. ధరావత్తు సొమ్ము జతపరచబడని టెండరు ఫారములు తిరస్కరించబడును.

6) స్టాల్స్ మరియు ఖాళీ స్థలములకు అలాట్మెంట్ కు సంబంధించి అద్దె అత్యధికముగా పేర్కొన్న టెండరుదారునితో అద్దె పెంపు విషయమై సంప్రదింపులు జరుపుటకు టెండరు కమిటీ వారికి అధికారము కలదు.

7) క్యాంటిన్, రెస్టారెంట్ మొదలైన వారి కొరకు ధరకఖాస్తు చేయు టెండరుదారులు 04 (నాలుగు) నెలల బాడుగకు సరిపడ మొత్తమును బ్యాంకు గ్యారంటీ గా 15 రోజులలోపు కట్టాలి. ఈ బ్యాంకు గ్యారంటీ లైసెన్సు దారినికి వ్యాపారం ప్రారంభించిన 06 (ఆరు) తర్వాత ఎటువంటి బకాయిలు లేని యెడల తిరిగి వాపసు ఇవ్వబడును.

8) క్యాంటిన్, రెస్టారెంట్ మొదలైన వారి కొరకు ధరకఖాస్తు చేయు టెండరుదారులు తప్పని సరిగా " ఫుడ్ సేఫ్టీ మరియు స్టాండర్డ్స్ ఆఫ్ ఇండియా (FSSAI) ", సంబంధించిన స్టాండర్డ్స్ ను పాటించవలయును.

9) లైసెన్సు పొందిన టెండరుదారుడు అలాట్మెంట్ ఆర్డరు ఇచ్చిన తారీఖు నుండి 15 రోజుల్లోగా కాని అలాట్మెంట్ ఆర్డరు అందిన వారము (07) రోజుల్లోగా కాని ఏది ముందు ఐతే ఆ రోజు నుండి 06 నెలల బాడుగకు సరిపడా మొత్తమును సెక్యూరిటీ డిపాజిట్ గా మరియు ఒక నెల ముందస్తు లైసెన్స్ ఫీజును జి.యస్.టి. తో కలిపి కట్టి అగ్రిమెంట్ చేసుకొని వ్యాపారమును ప్రారంభించవలయును. అట్లు నిర్ణీత సమయంలో సెక్యూరిటీ డిపాజిట్ గా మరియు ఒక నెల ముందస్తు లైసెన్స్ ఫీజును జి.యస్.టి. తో కలిపి చెల్లించనట్లయితే టెండరుదారుని ధరావత్తు సొమ్ము (ఇ.యం.డీ) ను సంస్థ ఖాతా నందు జమ చేయబడును మరియు లైసెన్సు రద్దు చేయబడును. ఈ విషయమై ఎలాంటి ఉత్తర,ప్రత్యుత్తరాలు జరుపబడవు.

10) టెండరుదారుడు టెండరు ఫారముపై విధిగా తమ యొక్క " పాస్ పోర్ట్ సైజ్ ఫోటో " ను అతికించవలయును. టెండరుదారుడు 02 సం.లు తగ్గకుండా లావాదేవీలు కలిగియున్న తమ బ్యాంక్ అకౌంట్ బుక్ జిరాక్స్ ప్రతిని మరియు తమ స్థిర, చర ఆస్తులు కాని లేని యెడల ఆ మేరకు నోటరీ నుండి అఫిడవిట్ ను జత చేయాలి. లేనిచో సదరు టెండరు ఫారము తిరస్కరించబడును.

11) ఆసక్తి గల వ్యక్తులు / టెండరు దారులు కనీస రూము అద్దె కంటే అత్యధికముగా కోట్ చేసిన టెండరు దారుని ఎంపిక చేయబడును.

12) టెండర్లు ఆర్.టి.సి. ప్రధాన కార్యాలయము నుండి జారీ చేయబడిన మరియు అమలులో ఉన్న ఆదేశములను అనుసరించి టెండరుదారులు / వారి అధీకృత వ్యక్తులతో జరుపు చర్చలకు లోబడి ఎంపిక చేయబడును.

13) పైన తెలిపిన వ్యాపార వివరములు / ప్రదేశములు తదితర సమాచారము కొరకు టెండరు ఫారములను వేయకముందే సంబంధిత డిపో మేనేజరు వారిని సంప్రదించగలరు.

14) ప్రస్తుతము నడుస్తున్న స్టాల్స్ మరియు ఖాళీ స్థలముల కాలపరిమితి పూర్తి అయిన తర్వాతనే అలాట్ చేయబడును.

15) ఏ కారణము చూపకనే, ఏ ఒక్క టెండరును కాని లేక అన్నీ టెండర్లను కాని తిరస్కరించుటకు మరియు రద్దు చేయుటకు టెండరు కమిటీ వారికి సర్వ హక్కులు కలవు.

16) గూడ్స్ మరియు సర్వీసు టాక్స్ (జి.యస్.టి.) @ 18% లేక ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు లైసెన్సుదారుడు చెల్లించవలయును.

17) టెండరు ప్రకటన యందు చూపబడిన స్టాల్స్ మరియు వ్యాపార స్థలము యందు ఎటువంటి సందేహాలు ఉన్న టెండరు వేయక మునుపే సంబంధిత డిపో మేనేజరు వారి కార్యాలయము నందు నివృత్తి చేసుకొనవలయును.

18) భవిశ్యత్తులో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు విధించే ఏ విధమైన టాక్స్ అయిన టెండరుదారుడే భరించవలయును.

19) సరైన ధరావత్తు సొమ్ముకు సంబంధించిన డి.డి. ని పొందుపరచక పోయిన, టెండరుదారుని ఫోటో అతికించకపోయిన, టెండరు ఫారము నందు ప్రతి పేజి నందు సంతకము చేయకపోయిన, అసంపూర్తిగా ఉన్న టెండరు ఫారము ను వేసిన మరియు ధరావత్తు సొమ్ము, నెలసరి అద్దె (అంకెలు మరియు అకరములలో) వ్రాయకపోయిన, వ్యాపారము సరిగా కోట్ చేయకపోయిన అటువంటి టెండరు ఫారము తిరస్కరించబడును మరియు టెండరు దారుని ధరావత్తు సొమ్మును సంస్థ ఖాతా నందు జమ చేయబడును.

20) పక్కా స్టాల్స్ గాని, ఖాళీ స్థలము గాని, సెమీ పక్కా షాపులు గాని ఉన్నవి ఉన్నటువంటి స్థితిలోనే అప్పగించబడును. అవసరమైన మరమ్మత్తులు, రంగులు మరియు అవసరమైనచో చదును చేసుకొను పనులను టెండరుదారుడే స్వయముగా తన సొంత ఖర్చులతో చేసుకొనవలయును.

21) ఖాళీ స్థలములో టెంపరరీ కట్టడం ఏదైనా అగ్రిమెంట్ కాలపరిమితి ముగిసిన తర్వాత పడగొట్టడము కోసం టెండరు దారుడు సెక్యూరిటి డిపాజిట్ తో పాటు ముందుగా రెండు నెలల బాడుగ లేదా పది వేలు ఏది ఎక్కువైతే దానిని అదనముగా చెల్లించవలయును.

22) టెండరుదారుడు ఖాళీ స్థలములో వేసిన టెంపరరీ కట్టడం ఏదైనా ఖాళీ స్థలములో టెంపరరీ కట్టడం ఏదైనా అగ్రిమెంట్ కాలపరిమితి ముగిసిన 15 రోజులలోపు తీసివేయవలయును. లేని యెడల సదరు కట్టడం కార్పొరేషన్ ఆస్థిగా పరిగణించబడును మరియు అదనముగా కట్టిన డిపాజిట్ వాపసు ఇవ్వబడదు.

23) ఖాళీ స్థలములో వేసిన టెంపరరీ కట్టడం ఏ.పి.యస్.ఆర్.టి.సి. సివిల్ ఇంజనీరింగ్ అధికారిల పర్యవేకణలో అదీను అల్యూమినియం పార్టిషన్స్ మరియు జీ.ఐ. ప్రొఫైల్ షీట్ వాల్స్, రూఫింగ్ తో కట్టించుకోవలయును.

24) రెస్టారెంట్ షాపునకు టెండరు వేయు టెండరు దారుడు విడిగా డ్రైనేజి శుభ్రపరుచుటకు అగు మొత్తమును తానే చెల్లించవలసి యుండును.

25) టూ వీలర్ మరియు ఫోర్ వీలర్ పార్కింగ్ వ్యాపారస్తులు విధిగా 2% ఇన్ కమ్ టాక్స్ ను లైసెన్స్ ఫీజు పై కట్టవలసి యుండును.

26) ఎ.పి.యస్.ఆర్.టి.సి. ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యులు టెండర్ల యందు పాల్గొనుటకు అనర్హులు.

27) ఆర్.బి.ఐ. వారిచే గుర్తింపు పొందిన సంస్థలు మాత్రమే ఏ.టి.యం. కొరకు టెండరు వేయవలెను.

28) **గమనిక: ప్రతి నెల చెల్లించవలసిన అద్దెతో పాటు కేంద్ర ప్రభుత్వము నిర్ణయించు జి.యస్. టి. ను అధనముగా లైసెన్సీ నే చెల్లించాలి. (ప్రస్తుతము జి.యస్.టి. 18 %)**

29) ఎటిఎం కొరకు అప్లై చేయువారు , RBI వారిచే గుర్తింపు పొందిన వారు మాత్రమే టెండర్ లో పాల్గొనుటకు అర్హత కలదు. మరియు వారు సర్క్యులర్ నెం . 01 / 2019 - COMM, DT.12.01.2019 ప్రకారం అలాట్మెంట్ చేయబడును.

30) ఈ టెండరు నోటిఫికేషన్ నందు యస్.సి. / యస్.టి. / పి.ఇ.బి.సి. వారికి స్టాల్స్ కేటాయించడం జరిగింధి. యస్.సి. /యస్.టి. / పి.ఇ.బి.సి. వారికి రిజర్వ్ చేయబడిన స్టాల్స్ ఇతరులకు (ఓ.సి. అభ్యర్థులు) కేటాయించడం జరుగదు.

31) యస్. సి. / యస్. టి. / పి.ఇ.బి.సి. కోటా క్రింద టెండరు వేయు అభ్యర్థులు క్యాస్ట్ సర్టిఫికేట్ / కమ్యూనిటి సర్టిఫికేట్ /నేటివిటి సర్టిఫికేట్ యం.ఆర్.ఓ. లేదా ఆథరైజ్డ్ అథారిటీ వద్ద నుండి పొందిన దానిని టెండరు నకు జతపరచవలెను. అట్లు జతపరచబడని టెండరు ఫారమును తిరస్కరించబడును.

32) పి.ఇ.బి.సి. కేటగిరి కి సంబంధించిన వాళ్ళ యొక్క వార్షిక ఆదాయం సంవత్సరమునకు రూ.4.5 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ లేదా వరుసగా మూడు సంవత్సరముల యొక్క వెల్త్ టాక్స్, క్రీమీ లేయర్ పరిధిలోకి వచ్చిన వాళ్లు మరియు వారి యొక్క కుమారులు మరియు కుమార్తెల యొక్క వార్షిక ఆదాయం సంవత్సరమునకు రూ.4.5 లక్షలు కలిగి ఉన్నట్లయితే, ఈ యొక్క ఓ.బి.సి. రిజర్వేషన్ కు అనర్హులుగా పరిగణించబడును.

33) బి సి కేటగిరీ కి సంబంధించి మొత్తం సంవత్సరం ఆదాయం రూ 4.5.లక్షల కన్నా తక్కువ వున్న వారు పి.ఇ.బి.సి. కేటగిరి క్రిందకి వస్తారు. వారు మాత్రమే యస్.సి. / యస్.టి. / పి.ఇ.బి.సి. కోటా క్రింద కేటాయించబడిన స్టాల్స్ కు అర్హులు.

34) వార్షిక ఆదాయం యొక్క ధృవీకరణ పత్రం ను సంబందిత యం.ఆర్.ఓ. / రెవిన్యూ కార్యాలయం నుండి జారీ చేయబడినవి మాత్రమే పరిగణన లొనికి తీసుకోబడును.

35) ఇద్దరు టెండరుదారులు ఒకటే అమౌంట్ కోట్ చేసిన యడల వారి ఇద్దరిలో దిప్ ద్వారా ఒకరిని ఎంపిక చేయబడును.

పి. గో పాల కృష్ణ

డిస్ట్రిక్ట్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్

వై.యస్.ఆర్ జిల్లా , కడప